కోఆపరేటివ్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే మురళీనాయక్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 5: కోఆపరేటివ్ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌తో కలిసి వరంగల్ అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంకును ఎమ్మెల్సీ ప్రారంభించి మాట్లాడారు. అధికంగా గిరిజనులు నివసించే ఈ ప్రాంతంలో బ్యాంకు ఏర్పాటు చేయడం సంతోషించదగిన విషయమన్నారు. ఈ బ్యాంకులో అన్ని రకాల సేవలు ఉంటాయని, మరింత విస్తరించి మంచి సేవలు అందించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, డీసీవో వెంకటేశ్వర్లు, బ్యాంకు డైరెక్టర్లు సంపత్, వేణుగోపాల్, పాపిరెడ్డి, చంద్రమౌలి పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీవో యాకయ్య

నమస్తే ఎఫెక్ట్

నర్సింహులపేట, డిసెంబర్ 5: మండల కేంద్రంలోని హరిత నర్సరీలో పెద్ద మొక్కలను మార్చకుండా నరికి, కాల్చివేసిన ఘటనపై గురువారం నమస్తే తెలంగాణ దినపత్రికలో 'నర్సరీ మొక్కలపై గొడలి వేటు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో ఎంపీవో యాకయ్య పరిశీలించారు. ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి కొనేళ్లుగా మొక్కలను పెద్ద బ్యాగుల్లోకి మర్చకపోవడంతో మొక్కలు పెద్దగా పెరిగాని, వాటిని నరికి, కాల్చివేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'ఆటోబంద్'ను జయప్రదం చేయాలి

పోస్టర్లను అవిష్కరిస్తున్న నాయకులు

దంతాలపల్లి, డిసెంబర్ 5: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న చేపట్టనున్న రాష్ట్ర వ్యాప్తంగా ఆటో, టాక్సీల బంద్‌ను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. గురువారం దంతాలపల్లిలో బంద్‌కు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు భిక్షపతి, యాకయ్య, వెంకన్న, శ్రీకాంత్, అంజి, వెంకన్న, మల్లయ్య, మహేశ్, నరేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిది అసమర్థ పాలన: బీజేపీ

మరిపెడ: కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై కరపత్రాలు విడుదల చేస్తున్న లక్ష్మణ్‌నాయక్

మహబూబాబాద్ రూరల్/మరిపెడ, డిసెంబర్ 5: తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన కొనసాగుతున్నదని బీజేపీ ప్రచార కమిటీ ఇన్‌చార్జి యాప సీతయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయ మాటలు చెప్పి అనేక హామీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిందన్నారు. ఏడాది గడిచినా పేదల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో పేదలను దగా చేశారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను 6 అబద్ధాలు 66 మోసాలతో గ్యారెంటీల గారడి చేస్తున్నదని బీజేపీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మణ్ నాయక్ ఎద్దేవా చేశారు. మరిపెడలో రోడ్‌షో నిర్వహించి మాట్లాడారు.

తొర్రూరులో చార్జిషీట్ విడుదల..

తొర్రూరు: కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన, పాలకుర్తి ఎమ్మెల్యే ఏడాది అభివృద్ధి వైఫల్యాలపై బీజేపీ నియోజకవర్గ నాయకులు పూసల శ్రీమన్, పార్టీ మండల అధ్యక్షుడు పల్లె రవికుమార్ గురువారం తొర్రూరులోని విశ్రాంతి భవనంలో చార్జిషీట్ విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన 6 అబద్ధాలు 66 మోసాలుగా కొనసాగుతుండగా, పాలకుర్తి నియోజకవర్గంలో 'సకుటుంబ సపరివార' అనైతిక పాలన కొనసాగుతోందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I,**MOHD SHAIK SHAKEEL** (Old Name) H.No.: 1-7-377, REVENUE COLONY, HANAMKONDA, TG, have changed my name as **SHAIK SHAKEEL** (NEW NAME) and hence forth I will be called as **SHAIK SHAKEEL** for all the future purposes.

WANTED

jobs Apply Now!

★Urgently Required Junior lecturers for Biology and Physics for Shaheen Junior college at Mulugu X Road, Hanumakonda. Contact Ph: 8374999474, 8374999475

NTW-326564

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఆశ్రమంలో పండ్లు పంపిణీ

దంతాలపల్లి, డిసెంబర్ 5: అంతర్జాతీయ సేవకుల దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత సేను రాజేశ్ ఆధ్వర్యంలో పెద్దముప్పారం అమ్మఒడి అనాథ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మార్త శ్రీనివాస్, జిల్లా నిరంజన్, కారుపోతుల రాములు, ఐలయ్య, అనపర్తి వీరన్న పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమావేశం

మరిపెడ, డిసెంబర్ 5: మరిపెడ పురపాలక సంఘం పరిధిలో ఈ నెల 7,8 తేదీల్లో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడల నిర్వహణపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ గురువారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఎంఈవో అనిత, వ్యాయామ ఉపాధ్యాయులు జే రాజకుమారి, జీ రమాదేవి, పీ శ్రీ కాంత్, రవి, రవీందర్, శ్రీహరి, స్వప్న, శ్రీల త, జ్యోతి, రాంబాబు, శ్రీనివాస్, సుమన్ పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డులకు యూనిఫాం పంపిణీ

కేసముద్రం, డిసెంబర్ 5: మండల కేంద్రంలోని మార్కెట్‌లో పని చేసే సెక్యూరిటీ గార్డులకు యూనిఫాం, వాకీటాకీలను చైర్మన్ గంట సంజీవరెడ్డి గురువారం పంపిణీ చేసి మాట్లాడారు. సెక్యూరిటీ గార్డులు మార్కెట్ యార్డులో తిరుగుతూ రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో డీఎంవో వెంకటేశ్వర్లు, స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి అమర లింగేశ్వరరావు, గ్రేడ్-3 కార్యదర్శి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ వసంతరావు, అయూబ్‌ఖాన్, యాదగిరి, రాము, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

రైతులు మట్టి పరీక్షలు చేయించుకోవాలి

- డీఏవో విజయనిర్మల, అధికారులు
- జిల్లాలో ప్రపంచ మృత్తిక దినోత్సవం
- రైతు వేదికల్లో రైతులకు భూమి సాంద్రతపై అవగాహన

గూడూరు: రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో అబ్దుల్ మాలిక్

కురవి: మట్టి నమూనా సేకరిస్తున్న ఏవోలు

మహబూబాబాద్ రూరల్/ డోర్నకల్/కురవి(సీరోలు)/దంతాలపల్లి/ బయ్యారం/ నర్సింహులపేట/ పెద్దవంగర/ తొర్రూరు/ నెల్లికుదురు/ గూడూరు/ కేసముద్రం, డిసెంబర్ 5: భూమిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల అన్నారు. గురువారం పట్టణ శివారు రైతు వేదికలోభూసంరక్షణపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలకు సుస్థిత, సారవంతమైన నేలను అందించాలని, పచ్చిరొట్ట పంటలను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, ఏవో తిరుపతి రెడ్డి, ఏఈవోలు సాయి ప్రకాష్, రంజిత్ కుమార్, సరిత పాల్గొన్నారు. అదేవిధంగా రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలని ఏఈవో అవినాశ్ అన్నారు. ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా చిల్కోడు వ్యవసాయ క్షేత్రంలో మట్టి పరీక్షలు చేసి, రైతు వేదికల్లో అవగాహన కల్పించారు. 'నేలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. రసాయన మందులు వాడడం వల్ల నేల పూర్తిగా క్షీణిస్తుందని, సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయడం ఉత్తమం' అన్నారు. వరి కొయ్యలను కాల్చితే నేల సారవంతం తగ్గిపోయి దిగుబడి తగ్గుతుందన్నారు. సీరోలు మండలం కాంపల్లిలో ఏవో చాయారాజ్ మట్టి నమూనాలు సేకరించి, భూమిలో పోషకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవో భరత్, రైతులు పాల్గొన్నారు. దంతాలపల్లి, మండలంలోని బొడ్లాడ, గున్నెపల్లి, రేపోణి, దంతాలపల్లిలో రైతులకు నేల వల్ల కలిగే ఉపయోగాలపై ఏవో వాహిని అవగాహన కల్పించారు. నేలను రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఏఈవోలు దీక్షిత్ కుమార్, శిరీష పాల్గొన్నారు. బయ్యారం రైతు వేదికలో భూమి ఆరోగ్యం, మట్టిలో సూక్ష్మజీవుల ప్రాముఖ్యత, సేంద్రియ ఎరువుల వినియోగం, పచ్చిరొట్ట ప్రాముఖ్యతపై ఏవో రాంజీనాయక్ రైతులకు అవగాహన కల్పించారు. భూమి రక్షణ బావితరాలకు భద్రత అన్నారు. కార్యక్రమంలో ఏఈవో రచన, రైతులు హరినాథ్ బాబు, సత్యనారాయణ, నిర్మలారెడ్డి పాల్గొన్నారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులపై రైతులు మొగ్గు చూపాలని నర్సింహులపేట ఏవో విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగహన కల్పించారు. పంటలు దిగుబడికి మృత్తిక సంరక్షణ ఎంతో ముఖ్యమని ఏవోలు స్వామి, భాస్కర్ అన్నారు. గురువారం పెద్దవంగర, తొర్రూరు రైతు వేదికల్లో మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవోలు యశస్విని, రాజు, విశ్వశాంతి, వినయ్‌శర్మ, ఆమని, మానస, ప్రవళిక, భరత్‌చంద్ర పాల్గొన్నారు. రైతులు నేల సంరక్షణ చర్యలు పాటించాలని నెల్లికుదురు మండల ఏవో యాస్మిన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు ఆమె అవగాహన కల్పించారు. ఏఈవోలు ప్రవీణ్, చందన, ప్రతిభ, రవి, మణికంట, రైతులు పాల్గొన్నారు. గూడూరు, బొద్దుగొండ, భూపతిపేట, పొనుగోడు, గుండెంగ గ్రామాల్లో రైతులకు అధిక రసాయనాల వాడకం వల్ల కలిగే నష్టాలను ఏవో అబ్దుల్ మాలిక్ వివరించారు. కేసముద్రం ఏవో వెంకన్న ప్రపంచ మృతిక (నేల) దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. నేల కలుషితం కాకుండా సహజ, సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం నేల జీవ శక్తిని కాపాడాలన్నారు. ఏఈవోలు రవివర్మ, లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరికి రిమాండ్

మరిపెడ, డిసెంబర్ 5: ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు గురువారం మరిపెడ ఎస్సై బీ సతీశ్ తెలిపారు. ఈ నెల 29న మూలమర్రి తండా వాగులో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని సమాచారం మేరకు మరిపెడ ఆర్ఐ, వీఆర్ఏలతో అక్కడిచి చేరుకుని ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. వాటిని ఎమ్మార్వో ఆఫీస్‌కు తరలిస్తుండగా ట్రాక్టర్ ఓనర్ భూకాక్య రఘు, ట్రాక్టర్ డ్రైవర్ చింత రమేశ్ అడ్డగించి ప్రభుత్వ ఉద్యోగి అని చూడకుండా విధులను అడ్డుకొని దౌర్జన్యంగా ట్రాక్టర్‌ను తీసుకెళ్లారని వీఆర్ఏ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకొని రిమాండ్ చేసి కోర్టులో హాజరు పరుచగా, కోర్టు ఉత్తర్వుల మేరకు వారిని జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నేడు సదరం స్లాట్ కోసం బుక్ చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 5: డిసెంబర్‌లో నిర్వహించనున్న సదరం క్యాంపులకు నేడు మీ సేవాసెంటర్ల వద్ద స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి మధుసూదన్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటించిన తేదీల్లో క్యాంప్‌నకు హాజరు కావాలని సూచించారు.

వివరాలు తెలుసుకుంటున్న జడ్పీ సీఈవో

'డేటా ఎంట్రీ' పకడ్బందీగా ఉండాలి

డోర్నకల్, డిసెంబర్ 5: సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వివరాలు పకడ్బందీగా ఉండాలని జడ్పీ సీఈవో పురుషోత్తం అన్నారు. గురువారం డోర్నకల్ ఎంపీడీవో, మున్సిపాలిటీ కార్యాలయాల్లో డేటా ఎంట్రీ ప్రక్రియను ఆయన పరిశీలించి మాట్లాడారు. డోర్నకల్ మండలంలోని 12, 582 కుటుంబాల సర్వే చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మీర్జా మున్వర్‌భేగ్, పంచాయతీ కార్యదర్శి అన్వర్ పాల్గొన్నారు.

'రైతు భరోసా' విధి, విధానాలు సిద్ధమవుతున్నాయ్

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

నెల్లికుదురు/కేసముద్రం/ గూడూరు/ డిసెంబర్ 5: రైతు భరోసా పథకం అమలుకు విధి, విధానాలు సిద్ధమవుతున్నాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత నెల్లికుదురులోని ఎస్సీ కాలనీలోని టెంపుల్‌కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో అంగ్‌వాడీ కేంద్రం పిల్లలకు యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీవో పద్మ, ఏవో యాస్మిన్ బేగం, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా కేసముద్రంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడారు. క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్ విండో వైస్‌చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు చేస్తాం

మహబూబాబాద్ రూరల్: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు అన్ని వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్ డేకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ బలరాంనాయక్, జేఎన్‌టీయూ నోడల్ ఆఫీసర్ అరుణకుమారి, కళాశాల టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఆర్టీసీ డిపో ప్రభుత్వ విజయోత్సవాల్లో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. డీఎం శివప్రసాద్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే,గూడూరు మండలంలోని గోవిందాపురంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గూడూరు, గోవిందాపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులకు యూనిఫాం అందజేశారు. ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్వేత, సీడీపీవో నీలోఫర్ ఆజ్మీ, నెక్కొండ మార్కెట్ వైస్‌చైర్మన్ నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

నెల్లికుదురు: అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫాం అందిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలి : సీపీఐ

కురవి, డిసెంబర్ 5: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ప్రజాపాలన మాటలకే పరిమితమైందని, హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ విజయసారథి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు సంబురాలకే పరిమితం కాకుండా నిజాయితీగా పాలన సమీక్ష చేసుకోవాలని హితవు పలికారు. సీపీఐ చేసే నిర్మాణాత్మకమైన సూచనలు పాటిస్తూ, సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేశ్, బుడమ వెంకన్న, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విజయసారథి

నిరసన తెలుపుతున్న తండావాసులు, నాయకులు

రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి

మరిపెడ, డిసెంబర్ 5: మండలంలోని మాకుల వేంకటేశ్వర స్వామి దేవస్థానంతో పాటు మాకులతండాకు వెళ్లే రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయలని కోరుతూ గురువారం తండా వాసులు రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ఆలయానికి వందలాది మంది భక్తులు వస్తుంటారని, రోడ్డు పనులు ప్రారంభించి ఏడాది అవుతున్నా నేటికి పూర్తి కాలేదన్నారు. ఈ క్రమంలో భక్తులు పలుమార్లు ప్రమాదాలకు గురయ్యారని, కాంట్రాక్టర్‌కు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు పనులను పూర్తి చేసి ప్రమాదాలను నివరించాలని ప్రజలు కోరారు. బీఆర్ఎస్ పదో వార్డు కౌన్సిలర్ హతీరాం, వీరన్న, ఒర్యి, రాములు, హుస్సేన్, పంతుల్య, సీతారాం, జేతురాం, లక్ష్మణ్, హరికిషన్, లచ్చిరాం, పత్తి, వాచ్య, చిన పాల్గొన్నారు.

అరెస్ట్‌లు అప్రజాస్వామికం

బయ్యారం, నవంబర్ 5: మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌లు అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల నాయకుడు ఎనుగుల ఐలయ్య ఒక ప్రకటనలో అన్నారు. ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కొట్లాడిన బీఆర్ఎస్‌ను అరెస్ట్‌లతో బయపెట్టలేరన్నారు.

హామీల అమలులో కాగ్రెస్ విఫలం: సీపీఎం

కేసముద్రం, డిసెంబర్ 5: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న అన్నారు. గురువారం మండలంలోని అన్నారంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని, రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2500, రేషన్ కార్డులు అందించాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే ప్రజా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఉప్పలయ్య, మల్లయ్య, దాసరి వెంకన్న, శ్రీకాంత్, నరసయ్య, సత్యనారాయణ ఉన్నారు.

రోగులకు అన్నిరకాల పరీక్షలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 5: ప్రభుత్వ దవాఖానలో రోగులకు మందులు ఇవ్వాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ దవాఖానను ఆయన సందర్శించి రోగుల సమస్యలను తెలుకుని మాట్లాడారు. దవాఖానకు వచ్చే రోగులకు అన్ని రకాల పరీక్షలు చేసి మందులు అందించాలని, దవాఖానలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లింగస్వామి, శివసాయి, పైండ్ల యాకయ్య, పాపారావు, వెంకన్న పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ.. డ్రైవర్ మృతి

దంతాలపల్లి, డిసెంబర్ 5: రెండు లారీలు ఢీకొనడంతో డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలంలో గురువారం తెల్లవారుజామున జరిగింది. ఎస్సై రాజు కథనం ప్రకారం.. మండలంలోని బీరిశెట్టిగూడెం వద్ద వరంగల్ -ఖమ్మం ప్రధాన రహదారిపై రోడ్డు పక్కన అగి ఉన్న లారీని హర్యాన నుంచి విజయవాడకు బియ్య లోడుతో వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొటింది. దీంతో లారీ డ్రైవర్ హర్యానకు చెందిన ఎస్‌కే ఇర్ఫాన్ (23) మృతి చెందగా, అందులో నిద్రిస్తున్న మారో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని దవాఖానకు తరలించారు. మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నర్సింహులగూడెంలో విద్యుత్ షాక్‌తో ఒకరు..

నెల్లికుదురు: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని నర్సింహులగూడెంలో గురువారం రాత్రి జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పెద్దగాని నర్సయ్య(45) ఇంట్లో కరెంట్ తీగలను సరిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు మహబూబాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు నర్సయ్య అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఉపేంద్ర, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 5: విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో 'అటల్ టింకరింగ్ లాబ్స్ రీజనరల్ వర్క్‌షాప్'ను ఆయన ప్రారంభించారు. ఇందులో టీచర్లకు మూడు రోజులపాటు శిక్షణ ఉంటుందని, శిక్షణ పొంది విద్యార్థులు సాంకేతిక అంశాలపై పట్టు సాధించేవిధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు, కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

రైళ్లలో జనరల్ బోగీల పెంపు అభినందనీయం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 5: రైళ్లలో జనరల్ బోగీలు పెంచాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని రైల్వే జనరల్ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ పరికిపండ్ల అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానమంత్రికి జనరల్ బోగీలు పెంచాలనే ఆకాంక్షతోనే కోటి ఉత్తరాల కార్యక్రమం ప్రారంభించి అన్ని రాష్ట్రాల ప్రజల నుంచి ఉత్తరాలు చేశామన్నారు. ఈ సందర్భంగా దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 5: అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. సమావేశంలో పైండ్ల యాకయ్య, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గార్ల, డిసెంబర్ 5: శేరిపురం పంచాయతీ పరిధి మర్రిగూడెం గ్రామానికి చెందిన ధరావత్ మత్తికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.45 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు భూక్యా పూల్‌సింగ్, బోడియా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీలను క్రమబద్ధీకరించాలని వినతి

కొత్తగూడ: ఎంఈవోకు దీక్షపత్రం అందజేస్తున్న భాస్కర్, సీఆర్‌పీలు

నర్సింహులపేట/కొత్తగూడ, డిసెంబర్ 5: విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని, పే స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో ఎంఈవో రామ్మోహన్‌రావుకు సీఆర్పీలు సమ్మె నోటీసు అందించారు. జిల్లా జేఏసీ అధ్యక్షుడు మహంకాళి వీరన్న మాట్లాడు తూ.. రాష్ట్ర కమిటీ పిలుపు